01ATP11(1)_01ATP11(1).qxd 11-06-2024 PM 10:58 Page 1





# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 12 జూన్ 2024 పేజీలు : 04







## ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

**బత్తలపల్లి, జూన్ 11 ప్రభాతవార్త :**



టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెనాయుడితో మండల కన్వీనర్ తదితరులు

రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలతో పాటు ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేస్తామని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చెనాయుడు హామీ ఇచ్చినట్లు మండల టిడిపి కన్వీనర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కన్వీనర్‌తో పాటు టిడిపి నాయకులు అమర్నాథ్‌చౌదరి, సురేంద్రనాయుడులు రాష్ట్ర అధ్యక్షుడిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేశారన్నారు. ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినట్లు టిడిపి నాయకులు పేర్కొన్నారు.

## మాటల మనిషి కాదు-చేతల మనిషి ఎంఎస్.రాజు

**ఇచ్చిన మాట కోసం పరితపించే వ్యక్తి ఎంఎస్.రాజు**

**మడకశిర జూన్ 11 ప్రభాతవార్త;**



బోరు వేయిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

మాటల మనిషి కాదు-చేతల మనిషి, ఇచ్చిన మాట కోసం పరితపించే వ్యక్తి, ఇచ్చిన హామికి కట్టుబడి రా త్రికి రాత్రే బోరు వేసి త్రాగునీటి సమస్యను పరిష్కరించిన వ్యక్తి మన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు అని మడకశిర ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఇంకను ప్రమాణ స్వీకారం కాక మునుపు నుండే మడకశిర అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. గత ఐదేళ్లుగా ఎటువంటి అభివ ృద్ధికి నోచుకోని మడకశిరలో అభివ ృద్ధికి బీజం వేశారు. మొన్నటికి మొన్న రోడ్ల దుస్థితిని చూసి మడకశిరలో రోడ్ల అభివ ృద్ధికి మాజీ ఎమ్మెల్సీ గుండుమలతో కలసి నేషనల్ హైవే అధికారితో చర్చించి రూపాయలు 15కోట్లు నిధులను మంజూరు చేయించారు. ఎన్నికల ప్రచార సమయంలో గౌడనహళ్ళిలో నెలకొన్న త్రాగునీటి ఎద్దడిని తీరుస్తానని మాట ఇచ్చినందుకు సోమవారం రాత్రి బోరు వేయించారని గ్రామస్తులు తెలిపారు. త్రాగునీటి ఎద్దడిని తీర్చినందుకు గౌడనహళ్ళి గ్రామస్తులు ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు కృతజ్ఞతలు తెలియజేసి ఇచ్చిన మాట నిలబెట్టుకొనే మనిషి మనసున్న మారాజు ఎంఎస్.రాజుకు జేజేలు అంటూ అడిగిన వెంటనే కాదనకుండా మమ్ములను గుర్తు పెట్టుకొని నీటి సమస్యను తీర్చినందుకు తామంతా ఋణపడి ఉంటామని గ్రామస్తులు తెలిపారు.

## నేడు సిఎం ప్రమాణస్వీకారం లైవ్‌టెలికాస్ట్

**పుట్లూరు, జూన్ 11 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు విజయవాడలోని కేసరపల్లి ఐటి పార్కులో చేయనున్న ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో బుధవారం ఉదయం 9.25 గంటలకు ప్రొజెక్టర్ ద్వారా లైవ్‌టెలికాస్ట్ నిర్వహించనున్నట్లు తహశీల్దార్ మల్లికార్జునస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి జెడ్‌పిటిసి, ఎంపిపి, వైస్‌ఎంపిపి, ఎంపిటిసిలు, కో అప్షన్ సభ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వైఎస్ఆర్ క్రాంతి పథకం సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది హాజరు కావాలన్నారు. వైఎస్ఆర్ క్రాంతి పథం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కో ఆర్డినేట్ అయ్యి ప్రజలందరికి ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పించి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా చూడాలని తహశీల్దార్ తెలియచేశారు.

## కుక్కల దాడిలో జింక మృతి

**పుట్లూరు, జూన్ 11 ప్రభాతవార్త:**



మృతి చెందిన జింక

మండలంలోని శనగలగూడూరు గ్రామంలో మంగళవారం కుక్కలదాడిలో జింక మృతి చెందింది. గ్రామ సమీపంలోని పొలాల్లో సంచరిస్తున్న జింకపై కుక్కలు దాడి చేశాయి. ఇది గమనించి ప్రజలు తీవ్రంగా గాయపడిన జింకను కుక్కల బారి నుండి రక్షించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని జింకకు చికిత్స చేయించినప్పటికి తీవ్రగాయాలపాలైన జింక మృతి చెందింది.

## నేడు టిడిపి ఆధ్వర్యంలో వేడుకలు

**అమడగూరు, జూన్ 11 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు అమరావతిలో ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా మండల టిడిపి నాయకులు మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో బుధవారం ఉదయం 10 గంటలకు కేట్ కట్ చేసి విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. అదేవిధంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, పట్టపర్తి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి శుభాకాంక్షలు తెలియచేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పిలుపునిచ్చారు.

## ఘనంగా అక్కదేవతల ఉట్ల పరుస

**అమడగూరు, జూన్ 11 ప్రభాతవార్త:**



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట చెరువు కట్ట పక్కన వెల సిన అక్కదేవతల ఉట్ల పరుసు మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి బత్తుల ధనం జయ అక్కదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అక్కదేవతలను దర్శించుకున్నారు. ఈ పందర్భంగా పూజారి బత్తుల ధనంజయ మాట్లాడుతూ ప్రతి ఏడాది మొలకల పౌర్ణమి తరువాత నెల రోజుల అనంతరం ఈ జాతరను వేలాది మంది భక్తుల నడుమ ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాతరకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి తమ మొక్కులు చెల్లించుకుంటారని పూజారి పేర్కొన్నారు. ఇందులో భాగంగా 11 మంది ఎలవగంపల భక్తులు ఉపవాసాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.కొత్తపల్లి, పుట్లవాండ్లపల్లి, రెడ్డివారిపల్లి, అమడగూరు, పేరవాండ్లపల్లి, సిదిరెడ్డిపల్లి, వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు.

## నేడు పంచాయతీ ఆదాయవనరుల వేలం

**- కార్యదర్శి భాస్కర్**

**అమరాపురం, జూన్ 11 ప్రభాతవార్త :**



గ్రామ పంచాయతీ కార్యదర్శి

మండల కేంద్రమైన అమరాపురం గ్రామ పంచాయతీకి సంబంధించిన ఆదాయ వనరుల వేలంపాటను బుధవారం ఉదయంన 10 గంటలకు పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్ తెలిపారు. 2024-25 సంతవ్సరానికి గాను గ్రామపంచాయతీకి ప్రతిఫలం ఇచ్చువారపు సంత, బస్టాండ్, దినసరి సంత, మటన్‌మార్కెట్‌లను వేలం వేస్తున్నట్లు ఆయన తెలిపారు. వారపుసంత మార్కెట్‌కు 10 వేలు, బస్టాండ్‌కు 10 వేలు, దినసరి సంతకు 10 వేలు, మటన్ మార్కెట్‌కు 5 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి బహిరంగవేలంలో పాల్గొనాలని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## చంద్రబాబు ప్రమాణస్వీకారానికి తరలిన టిడిపి శ్రేణులు

**అమరాపురం, జూన్ 11 ప్రభాతవార్త:**



ప్రత్యేక వాహనాల్లో తరలివెళుతున్న టిడిపి నాయకులు

ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా నారా చంద్ర బాబునాయుడు బుధవారం గన్నవరం మండలం కేసరపల్లి ఐటి పార్కు మైదానంలో ప్రమాణస్వీకారం చేస్తున్న నేపథ్యంలో మండలం నుండి టిడిపి నాయకులు, కార్య కర్తలు మంగళవారం తరలి వెళ్లారు. ప్రతి గ్రామం నుండి ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. అమరాపురం మండల కన్వీనర్ గణేష్, ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామప్ప, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, పార్లమెంట్ తెలుగు ఉపాధ్యక్షులు రఘు, శివకుమార్‌యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్‌కుమార్, పట్టణ అధ్యక్షులు నాగరాజు, సీనియర్ నాయకులు కెంకెర తమ్మరాయప్ప, టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు గొల్లమారనపల్లి రామచంద్రప్ప, బంగారుపాలెం హనుమంతరాయ, చెన్నప్ప, నాగోనపల్లి మంజునాథ్, మాజీ సర్పంచులు ఈరన్న, పాండురంగన్న, కుమార్‌స్వామి, ప్రకాష్, సర్పంచ లోకేష్, ఉప్పార్లపల్లి శివకుమార్, మాజీ ఎంపిటిసి శివకుమార్, తమ్మదేపల్లి హనుమంతరాయప్ప, తదితర నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు

## ప్రధాని మోడీ చిత్రపటాలు పంపిణీ

**చిలమత్తూరు, జూన్ 11 ప్రభాతవార్త :**



ప్రధాని మోడి చిత్రపటాన్ని అందచేస్తున్న దృశ్యం

బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం భారత ప్రధాని నరేంద్రమోడి చిత్రపటాలను మండల బిజెపి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడు తూ నరేంద్రమోడి మూడవ సారి ప్రధానమంత్రి కావడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో నరేంద్రమోడి చిత్ర పటాన్ని వుంచాలని అధికారులకు తెలి యచేశారు. అనంతరం అధికారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వెంకట్, లక్ష్మినారాయణ, యువమోర్చా అధ్యక్షులు సంతోష్‌కుమార్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వరలక్ష్మి, ఒబిసి మోర్చా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఏ.శ్రీనివాసులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచు నరసింహులు మృతి

**గుత్తి, జూన్ 11 ప్రభాతవార్త:**



మాజీ సర్పంచు నరసింహులు (ఫైల్‌ఫోటో)

గుంతకల్లు మండలం ఓబులాపురం మాజీ సర్పంచు నరసింహులు (70) అనారోగ్యం కారణంగా మంగళవారం ఆయన గుత్తిలోని స్వగృహంలో మృతి చెందారు. విద్యుత్‌శాఖలో క్లాస్-1 కాంట్రాక్టర్‌గా వ్యవహరించేవారు. ఆయన మృతి పట్ల గుత్తి వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా, మార్కెట్‌యార్డు మాజీచైర్మన్ శ్రీనివాసయాదవ్, కమ్మ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, మల్లికార్జుననాయుడు, రమేష్‌నాయుడు, రంగస్వామినాయుడు, తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. టిడిపిలో దీర్ఘకాలంపాటు పార్టీకి సేవలు అందించారని వారు కొనియాడారు.

## అంగన్‌వాడి కేంద్రాల తనిఖీ

**గుత్తి, జూన్ 11 ప్రభాతవార్త :**



అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని పలు అంగన్‌వాడి కేంద్రాలను మంగళవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐకాలనీ, చాకలివీధి, ఈద్గా వద్ద వున్న కేంద్రాలను పరిశీలించి హాజరుపట్టికను తనిఖీ చేశారు. విద్యార్థులకు విద్యతో పాటు రైమ్స్ నేర్పించాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని ఆమె తెలియచేశారు.

## నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారానికి బయలుదేరిన టిడిపి నాయకులు

**లేపాక్షి, జూన్ 11 ప్రభాతవార్త:**



బయలు దేరి వెళుతున్న టిడిపి శ్రేణులు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధవారం గన్నవరంలో చేయనున్న ప్రమాణస్వీకార కార్యక్రమానికి లేపాక్షి మండల మండల టిడిపి కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఈడిగ రమేష్, డిష్ మంజునాథ్, కంచిసముద్రం చంద్ర, బుల్లెట్ రవి, గోవిందప్ప, షెక్షావలి, నాయనపల్లి సదాశివరెడ్డి, నారాయణ, తదితరులు తరలివెళ్లారు.

## 13న బస్టాండ్ పార్కింగ్, వారపుసంత వేలం

**లేపాక్షి, జూన్ 11 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన లేపాక్షి బస్టాండ్ పార్కింగ్ వసూలు చేయుటకు, వారపుసంత 2024-25 సంవత్సరానికి గాను బహిరంగవేలం ఈ నెల 13వతేదీ గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. వారపుసంతకు 30 వేలు, బస్టాండ్ పార్కింగ్ వసూలుకు 2 లక్షల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు.

## గుండెపోటుతో ఫోటోగ్రాఫర్ రాజు మృతి

**ముదిగుబ్బ, జూన్ 11 ప్రభాతవార్త :**



మృతి చెందిన ఫోటోగ్రాఫర్ రాజు

మండల కేంద్రమైన ముదిగుబ్బలో కొన్నేళ్లుగా ఫోటోగ్రాఫర్‌గా జీవనం సాగిస్తున్న రాజు (55) మంగళవారం తన నివాసంలో గుండెపోటుకు గురయ్యాడు. కుటుంబసభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె వున్నట్లు తెలిపారు. రాజు చానా ఏళ్లుగా ముదిగుబ్బలోనే నివాసం వుంటూ పట్టణంలో మొట్టమొదటిసారిగా స్టూడియో ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రాజు మండలంలో అందరికి సుపరిచుతునిగా తెలిసిన వ్యక్తి కావడంతో ఆయన మరణవార్త విన్న వారు ఆ కుటుంబానికి తమ ప్రగాఢసంతాపాన్ని తెలిపారు.

## నియోజకవర్గంలో దాడుల విష సంస్కృతి ఎవరికీ మంచిదికాదు..!

**-హామీలను అమలు చేయడంపై ఎన్డీఏ ప్రభుత్వం దృష్టి పెట్టాలి**

**-విలేఖరుల సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు**

**ఉరవకొండ, జూన్ 11 ప్రభాతవార్త:**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నియోజకవర్గంలో గతంలో ఎన్నడూలేని దాడుల విషసంస్కృతికి టీడీపీ తెరలేపడం ఎవరికీ మంచిది కాదని దీనిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు సి.పి.వీరన్న, ఎంపీపీ యం.నరసింహులు, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న తదితరులు మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని అయితే తెలుగుదేశం పార్టీ గెలిచిన క్షణం నుండే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై కక్షసాధింపులకు దిగి కొట్టడం, ఇండ్లపై దాడులు చేయడం, ఫోన్ల ద్వారా బెదిరించడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం, బడులు, ఆర్బీకేలు, పీహెచ్‌సీ భవనాలను ధ్వంసం చేయడం, వైఎస్సార్, జగన్ పేరున్న శిలాఫలకాలను తొలగించడం జరుగుతోందని ఇది నీచ సంస్కృతన్నారు. గతంలో వైఎస్సార్‌సీపీ గెలిచిన సమయంలో ఎవరిపైనా ఇలా దాడులు చేయలేదని ఇప్పుడు దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. దీనిపై మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి జిల్లా ఎస్పీ, స్థానిక అధికారులతోనూ మాట్లాడి ఉరవకొండలో శాంతిభద్రతలను అదుపులోకి తేవాలని కోరగా స్వయంగా ఎస్పీ ఉరవకొండ పర్యటించి దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేయించారన్నారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది అభివృద్ధి చేయమని కాని దాడులు చేయమని కాదన్నారు. టీడీపీ వారు దాడులు చేస్తున్నా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎదురు దాడులు, కవ్వింపులకు దిగడంలేదని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ఓటమికి కారణం ఏంటి, మేము వేసిన ఓట్లు ఎక్కడికి పోయాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. త్వరలోనే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమీక్షలు జరుగుతాయని ఆ తరువాత ఒక కార్యచరణతో పార్టీను ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కౌడిగి గోవిందు, ఎంపీటీసీ ఈశ్వర్‌బాబు, నాయకులు ఉలిగప్ప, లింగన్న, నాగప్ప, చిన్న భీమ, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## రాగులపాడులో సజావుగా ఆలయ భూముల వేలాలు

**-45.51 ఎకరాల భూమి కౌలుకు వేలం వేయగా 1.59 లక్షల ఆదాయం**

**ఉరవకొండ, జూన్ 11 ప్రభాతవార్త:**



వేలం నిర్వహిస్తున్న సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య



హాజరైన రైతులు

వజ్రకరూరు మండల పరిధిలోని రాగులపాడు గ్రామంలో మంగళవారం దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు ఆలయ భూములను కౌలుకు ఇవ్వడానికి నిర్వహించిన వేలాలు సజావుగా జరిగాయి. గ్రామంలోని రామేశ్వరస్వామి, ఆంజినేయస్వామి, అహోబిలేశ్వరస్వామి ఆలయాలకు చెందిన భూములు 45.51 ఎకరాలను రామేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో బహిరంగ వేలం నిర్వహించగా 1,59,500 రూపాయలు ఆదాయం వచ్చిందని సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య తెలిపారు. గత ఏడాది ఈ భూములకు వేలం నిర్వహించగా 1,61,000 రూపాయలు ఆదాయం వచ్చిందని గత ఏడాదితో పోల్చితే 1,500 రూపాయలు ఆదాయం తగ్గిందన్నారు. కాగా భూముల వేలం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా వజ్రకరూరు పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## డిమాండ్లు పరిష్కరించకుంటే 14 నుండి విధుల బహిష్కరణ

**-ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈకు లేఖ అదించిన సీపీడబ్ల్యూఎస్ స్కీమ్ వర్కర్లు**

**ఉరవకొండ, జూన్ 11 ప్రభాతవార్త :**

తమకు రావాల్సిన 7 నెలల జీతాలను పెంచి ఇవ్వడంతోపాటు ఇతరత్రా డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఈనెల 14వ తేదీ నుండి విధులను బహిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ సీపీడబ్ల్యూఎస్ స్కీమ్ వర్కర్లు స్పష్టం చేశారు. మంగళవారం వారు ఈ మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సప్రీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్కీమ్ వర్కర్లు కె.శ్రీనివాసులు, కె.మల్లికార్జున, జె.ఉమాపతి, ఎస్.చిన్నబాబు, బి.ఎర్రలింగప్ప, ఆర్.రమేష్‌బాబు, కె.సాయికుమార్ తదితరులు మాట్లాడుతూ తాము 23 మంది గత 24 సంవత్సరాల నుండి ఉరవకొండ బహుళార్ధక సాధక రక్షిత నీటి సరఫరా పథకంలో పనిచేస్తున్నామని మాకు 7 నెలల జీతాలు, ఇ.పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ మొదలైన వాటిని కాంట్రాక్టర్ చెల్లించడం లేదన్నారు. దీంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని మాకు నెల నెలా జీతాలు ఇచ్చి ఇ.పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ సక్రమంగా కట్టి జీతాలు పెంచి బ్యాంకు ద్వారా చెల్లించేలా ఏర్పాటు చేయాలన్నారు. మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఇ.పి.ఎఫ్ 2 సంవత్సరాలకు కట్టాల్సి ఉందని, ఇ.ఎస్.ఐ ప్రమాద బీమా కల్పించాలని, ఆప్కాలోకి విలీనం చేయాలని, అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు కోరారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు పదవీ ప్రమాణ స్వీకారోత్సవం ప్రత్యక్ష ప్రసారం

**-ఉరవకొండ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి.వి.సుబ్బరాజు**

**ఉరవకొండ, జూన్ 11 ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంలో ప్రత్యేక్ష ప్రసారం ఏర్పాటు చేయడం జరిగిందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి.వి.సుబ్బరాజు తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ విజయవాడలోని కేసరపల్లి ఐటీ పార్కువద్ద జరిగే కార్యక్రమంలో ఉదయం 9.25 గంటలకు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులు వీక్షించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డీఆర్‌డీఏ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## చెట్టు కొమ్మ విరిగిపడి వ్యవసాయ కూలీ మృతి

**-పెద్ద కౌకుంట్లలో శుద్ధ నీటి ప్లాంటువద్ద ఘటన**

**ఉరవకొండ, జూన్ 11 ప్రభాతవార్త:**



మృతి చెందిన వ్యవసాయ కూలీ కురుబ నాగలింగప్ప



ప్రమాద స్థలిలో చెట్టు కొమ్మ విరిగిపడిన దృశ్యం

నీళ్ళు తాగడానికి శుద్ధ నీటి ప్లాంట్లు వద్దకు వెళ్లగా భారీగా వీచిన ఈదురు గాలులకు అక్కడున్న చెట్టు కొమ్మ విరిగి మీదపడటంతో గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ కురుబ రామలింగప్ప (65) మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో మంగళవారం మధ్యాన్నం చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్న కురుబ రామలింగప్ప దాహం వేయడంతో గ్రామంలోని ప్రధాన రహదారికి పక్కనగల శుద్ధనీటి ప్లాంటు వద్దకు నీళ్ళు తాగడానికి వెళ్లాడు. ఈ సమయంలో పెద్దఎత్తున ఈదురు గాలులు వీయడంతో అక్కడున్న చెట్టుకొమ్మ ఒక్కసారిగా విరిగి రామలింగప్ప తలపై పడింది. దీంతో అతను తీవ్రంగా గాయపడగా గమనించిన స్థానికులు అతన్ని స్థానిక పీహెచ్‌సీకు తరలించి అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకై ఆటోలో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అతను మార్గమధ్యంలోనే మృతి చెందగా మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి స్వగ్రామం బూదగవి కాగా చాలా ఏళ్ళ క్రితమే వారు పెద్ద కౌకుంట్లలో స్థిరపడినట్లు సమాచారం. మృతునికి భార్య, నలుగురు కొడుకులు ఈశ్వర్, రాంమోహన్, సుధాకర్, మారుతి ఉన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పార్కిన్ సన్, డౌన్ సిండ్రోమ్ వ్యాధులపట్ల అవగాహన అవసరం

**-ఆశ డేలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి**

**ఉరవకొండ, జూన్ 11 ప్రభాతవార్త:**



అవగాహన కల్పిస్తున్న మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని

పార్కిన్ సన్, డౌన్ సిండ్రోన్ వ్యాధులపట్ల అవగాహన కలిగి ఉండాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో మంగళవారం వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆశ డే కార్యక్రమం జరుగగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పార్కిన్ సన్ వ్యాధి అనేది నరాల సంబంధిత రుగ్మతని ఇది కదిలే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. డౌన్ సిండ్రోమ్ వ్యాధి ఒక జన్యు సంబంధమైన వ్యాధని ఈ వ్యాధి గ్రస్తులలో క్రోమోజోము 21లో ఉండాల్సిన పోగులు మూడు ఉంటాయని వివరించారు. డాక్టర్ పావని మాట్లాడుతూ పసి పిల్లల్లో అత్యధిక మరణాలు అతిసారవల్ల జరుగుతున్నాయని ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రల గురించి వివరించారు. మొబైల్ యాప్‌ను సక్రమంగా వినియోగించుకోవాలని, కిల్కారి ఫోన్ సందేశాలు గర్భిణీ, బాలింతలకు చేరవెయ్యాలని, గర్భ నిర్ధారణ పరీక్షలు చేయుటకు కావాల్సిన కిట్లు అందుబాటులో ఉంచుకునేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్లు స్వర్ణలత, శేఖర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీయం ప్రమాణ స్వీకారానికి భారీగా విజయవాడ తరలిన టీడీపీ శ్రేణులు

**-ప్రత్యేక బస్సులు, వాహనాల్లో వందలాదిగా తరలిన నాయకులు, కార్యకర్తలు**

**ఉరవకొండ, జూన్ 11 ప్రభాతవార్త:**



ఉరవకొండ నుండి బస్సుల్లో విజయవాడకు బయలుదేరిన టీడీపీ శ్రేణుల దృశ్యాలు

సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనుండటంతో ఉరవకొండ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు వందలాదిగా విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులు, ఇతర త్రా వాహనాలతోపాటు కార్లు, జీపుల్లో జై చంద్రబాబు, జై పయ్యావుల అంటూ నినాదాలు చేస్తూ పయణమయ్యారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుతోపాటు ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కూడా తొలిసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్న సమాచారంతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉరకలేసే ఉత్సాహం కనిపించింది. తమ అభిమాన నాయకుడిని మంత్రిగా చూసి మురిసిపోవాలని, ముందుగా కలవాలని వెళుతున్నామని పలువురు నాయకులు అన్నారు. కాగా నారా చంద్రబాబునాయుడు బుధవారం ఉదయం విజయవాడలోని కేసరపల్లి ఐటీ పార్కువద్ద ఏర్పాటు చేసిన భారీ వేదికలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న విషయం తెలిసిందే.

## వైభవంగా జ్యోతుల మహోత్సవం

**హిందూపురం టౌన్, జూన్ 11 ప్రభాతవార్త :**



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



జ్యోతుల ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

హిందూపురం పట్టణంలోని మోడల్‌కాలనీ కొటిపి రోడ్డులో వెలసిన శ్రీగంగమ్మతల్లి అమ్మవారి జ్యోతుల మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. తొలుత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో మహిళలు, భక్తులు, పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## జూదరుల అరెస్ట్ - రూ.22,180 స్వాధీనం

**లేపాక్షి, జూన్ 11 ప్రభాతవార్త :**

మండలంలోని కంచిసముద్రం గ్రామ శివారులో మంగళవారం జూదమాడుతున్న 7 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి జూదమాడుతున్న వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 22,180 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కణేకల్లులో టెలికాన్ఫరెన్స్‌లో ప్రత్యక్ష ప్రసారం....

**కణేకల్లు, జూన్ 11 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి ప్రమాణస్వీకార మహోత్సవం కణేకల్లు శ్రీ చిక్కనేశ్వర ఫంక్షన్ హాల్ నందు బుధవారం టెలి కాన్ఫరేన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని, ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండలంలోని ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎంపిడిఓ గూడెన్న తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ గూడెన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు బుధవారం విజయవాడ కేసరపల్లి ఐటి పార్కు నందు ఉదయం 11.27నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కణేకల్లు మండల కేంద్రం శ్రీ చిక్కనేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ నందు టెలి కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం ప్రజలకు అందుబాటులో తెచ్చామన్నారు. మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని తెలిపారు.



విలేఖర్లతో మాట్లాడుతున్న ఎంపిడిఓ గూడెన్న...

## అధికారుల పని ఒత్తిడి వల్లనే జేఎల్ఎంకు హార్ట్ఎటాక్....సిపిఐ మండల కార్యదర్శి గౌన్‌పీర

**కణేకల్లు, జూన్ 11 ప్రభాతవార్త:**

కణేకల్లు మండలంలోని మాల్యం గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్లో జేఎల్ఎంగా విధులు నిర్వహిస్తున్న జిలాన్‌బాష పని ఒత్తిడి వలన అధిక బాధ్యతలు అప్పగించినందున హార్ట్ఎటాక్ వచ్చిందని సిపిఐ మండల కార్యదర్శి గౌన్‌పీర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఏపీఎస్పీడిసిఎల్ కళ్యాణదుర్గం డివిజన్‌లోని కణేకల్లు సెక్షన్ మాల్యం జెఎల్ఎంగా పనిచేస్తున్నటువంటి జిలాన్‌బాషకు హార్ట్ఎటాక్ రావడంతో అక్కడ పనిచేస్తున్నటువంటి తోటి సిబ్బంది కణేకల్లు క్రాస్ ఆర్డీటి ఆసుపత్రికి తీసుకువెళ్లి అడ్మిట్ చేశారు. డాక్టర్ అతనికి కొన్ని పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం చేయించాలని ఇతనికి వెంటనే అనంతపురం సవేరా ఆసుపత్రికి తీసుకువెళ్లండి అని డాక్టర్ చెప్పడంతో హుటాహుటిన జిలాన్‌బాషకి ఆంబులెన్స్‌లో తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. అసలు విషయంలోకి వెళితే జిలన్ బాష యాడికి మండల నివాసి 2019లో సచివాలయం గ్రేడ్ టు జెఎల్ఎం ఉద్యోగం రావడంతో కళ్యాణదుర్గం డివిజన్ కణేకల్లు సెక్షన్ మాల్యం గ్రేట్‌టు జేఎల్ఎంగా జాయినింగ్ అవడం జరిగిందన్నారు. మాల్యంతో పాటు ఇన్‌చార్జ్ నాగేపల్లి మరియు తుమ్మిగనూరు అడిషనల్ బాధ్యతలు ఇవ్వడం అధికారులు అధిక పని ఒత్తిడి పెంచి టార్గెట్లు పెట్టి రీచ్ కాకపోతే శాలరీలు నిలిపివేయడం మానసికంగా ఒత్తిడి పెరడం వల్ల జిలాన్ బాషకి హార్ట్ఎటాక్ వచ్చిందన్నారు. గ్రేటు జేఎల్ఎంలకు సెలవు దినాలు ఉన్నప్పటికి అధికారులు సెలవులు ఇవ్వకుండా వారికి మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం జరిగిందన్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జిలాన్‌బాష

## సీఎం ప్రమాణస్వీకారం తిలకించడానికి ఏర్పాట్లు...

**డి.హీరేహాళ్, జూన్ 11 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు విజయవాడలోని కేసరపల్లి ఐటిపార్కు వద్ద బుధవారం ప్రమాణస్వీకారం కార్యక్రమంకు ప్రత్యక్ష ప్రసారంకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపిడిఓ రఘునాథ్ తెలిపారు. డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని శ్రీ నీలకంటేశ్వరస్వామి కళ్యాణమంటపంలో నిర్వహిస్తున్న ప్రత్యక్ష ప్రసారం టెలికాన్ఫిరెన్స్ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉదయం 9గంటలకు హాజరు కావాలని ఆయన ఓ ప్రకటన ద్వారా ప్రెకు తెలియజేశారు. ప్రమాణస్వీకారం లైవ్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అనంతపురం ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంకు జెడ్పిటిసి సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల ప్రాదేశిక సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ పంచాయితీ సర్పంచులు, ఉప సర్పంచులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, క్రాంతి పథకం సిబ్బంది, గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది హాజరై కార్యక్రమంను దిగ్విజయం చేయాలని ఆయన కోరారు.

## ప్రమాణ స్వీకారంకు తరలిన తమ్ముళ్లు.....

**డి.హీరేహాళ్, జూన్ 11 ప్రభాతవార్త:**

నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్న కార్యక్రమానికి తమ్ముళ్లు తరలివెళ్లారు. కేసరపల్లి ఐటి ప్రాంగణంలో జరుగనున్న కార్యక్రమానికి డి.హీరేహాళ్ మండల కేంద్రం నుండి తేదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నాగల్లి రాజు, మండల బూత్ కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి, ఓబులాపురం బూత్ కన్వీనర్ సోమన్నగౌడ్‌ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. నారా చంద్రబాబునాయుడు నాల్గువసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి మండలం నుండి తెలుగు తమ్ముళ్లు బస్సులు తదితర వాహనాల్లో తరలివెళ్లారు.

## ప్రమాణస్వీకారానికి తరలివెళ్లిన టిడిపి నాయకులు.

**గోరంట్ల జూన్ 10 ప్రభాతవార్త:**



తరలి వెళ్లున్న టిడిపి నాయకులు,కార్యకర్తలు,

తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తుండడంతో ఈ కార్యక్రమానికి గోరంట్ల పట్టణం నుండి నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యలో భారీగా టిడిపి నాయకులు తరలివెళ్లారు. ముందుగా గోరంట్ల పట్టణంలోని వరసిద్ధి వినాయక స్వామి దేవాలంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెదేపా అధినేత ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు తన మంత్రివర్గంలో పెనుకొండ ఎమ్మెల్యే సవితకు మహిళా కోటాలో మంత్రిగా అవకాశం కలిస్తే పెనుకొండ నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని టిడిపి నాయకులు అభిప్రాయపడ్డారు. అలాగే ప్రమాణ స్వీకారోత్సవానికి గోరంట్ల నుండి ప్రత్యేక బస్సులలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీధర్‌తో పాటు పట్టణ కన్వీనర్ కక్కుల రఘునాథ్ రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి అశ్వర్ధరెడ్డి, మాజి సర్పంచ్ కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, పులేరు సుబ్రహ్మణ్యం, వార్డు సభ్యులు నాగరాజు, నరేంద్ర రాయల్, కన్నా రెడ్డి, చెన్నారెడ్డి, చాకల రామచంద్ర, వార్డు సభ్యులు రామచంద్ర, గణేష్, శ్రీనివాసులు, సుధాకర్‌నాయక్, నందీశ్వర్ రెడ్డి, మహేష్, తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివెళ్లారు.

## బిటి ప్రాజెక్టుకు జీడిపల్లి నుండి కృష్ణా జలాలను అందించాలి....

**స్టీల్‌ప్లాంట్ సాధన కమిటి అధ్యక్షులు బిఎం.నాదెల్....**

**గుమ్మఘట్ట, జూన్ 11 ప్రభాతవార్త:**

భైరవాణితిప్ప ప్రాజెక్టుకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి కృష్ణా జలాలను అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని ప్రాంత రైతులను ఆదుకోవాల్సిన దుస్థితి ఎంతైనా ఉందని రాయదుర్గం స్టీల్‌ప్లాంట్ కమిటి అధ్యక్షుడు బిఎం.నాదల్ కోరారు. మంగళవారం స్థానిక బిటిపి డ్యాం వద్ద ఆయన విలేఖర్లతో మాట్లాడారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాలకు అనుసంధానంగా ఉన్న భైరవాణితిప్ప ప్రాజెక్టు హంద్రీనివా సుజల స్రవంతి ద్వారా జీడిపల్లి రిజర్వాయర్ నుండి సాగునీరు అందించేందుకు తెలుగుదేశం పార్టీ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాటునీటి కోసం గతంలోనే రూ.968కోట్లు నిధులు కూడా రప్పించి బిటి ప్రాజెక్టు జలకళ సంతరించుకునేలా శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. గత ఐదు సంవత్సరాల కాలంలో వైయస్ఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుకు సాగునీరు అంశంపై ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యేలైన కాపు రామచంద్రారెడ్డి మరియు ఏపిఐఐసి ఛైర్మెన్‌గా ఉన్న మెట్టు గోవిందరెడ్డిలు ప్రాజెక్టుకు సాగునీటి అంశంపై కాలయాపన చేస్తూ విస్మరించారన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెను వెంటనే రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనదైన శైలిలో జీడిపల్లి రిజర్వాయర్ నుండి బిటిప్రాజెక్టుకు సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే ఆయన మొదటి ప్రధాన ఏజెండాగా ఉన్నారన్నారు. రాయదుర్గం నియోజకవర్గం గతంలో నిర్మించిన పాఠశాలలో రిజర్వాయర్లతో పాటు 114చెరువులకు మరియు రాయదుర్గం నియోజకవర్గంలోని అన్ని మండలాలకు లక్ష ఎకరాలకు సాగునీరు అందించి ఆదర్శ రాయదుర్గంగా ఏర్పాటు చేస్తారని ఆయన కొనియాడారు. నియోజకవర్గంలో సాగునీటితో పాటు పరిశ్రమలు జీన్స్, చేనేత, టెక్స్టైల్ పార్కు మరియు నియోజకవర్గంలో ఉక్కు పరిశ్రమ స్టీల్ ప్లాంట్ తదితర యువతకు ఉపాధి కల్పనర్థేయంగా అభివృద్దిని సాధించి రాష్ట్రంలోనే రాయదుర్గాన్ని ఒకటిగా గుర్తించేలా అభివృద్ధి చేస్తారన్నారు. బిటిప్రాజెక్టు స్థితిగతులపై అధికారులు స్పందించాలన్నారు. ప్రాజెక్టు పరిధిలోని రెగ్యులేటర్లకు గ్రైసింగ్గ్ చేయాలని ప్రాజెక్టు పై సిసిరోడ్డు నిర్మాణం చేపట్టాలని మరియు రాత్రిపూట ప్రాజెక్టుల వాచ్మెన్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. రాయదుర్గం అభివృద్ధి ప్రధాత కాలవ శీనన్న ఏజెండే మా ఏజెండాగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



బిటిప్రాజెక్టు వద్ద విలేఖర్లతో మాట్లాడుతున్న బిఎం.నాదెల్...

## విద్యుత్ తీగలు తగిలి టిప్పర్ దగ్ధం

**గోరంట్ల జూన్ 11 ప్రభాతవార్త:**



విద్యుత్ వైర్లు తగలడంతో మట్టిని అన్‌లోడ్ చేస్తున్న టిప్పర్ కాలిపోయిన సంఘటన గోరంట్ల మండంలో చోటుచేసుకుంది. ముదిగుబ్బ–కోడూరు రహదారి(342) విస్తరణ హైవే పనుల సందర్భంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ గుమయ్యగారిపల్లి క్రాస్ వద్ద గల పనుల సందర్భంగా మట్టిని అన్‌లోడ్ చేస్తుండగా డ్రైవర్ అజాగ్రత్త వల్ల విద్యుత్ వైర్లు గమనించక పోవడంతో షాట్ సర్క్యూట్ అయ్యి మంటలు టైర్లకు ప్రాకాయి దీంతో టిప్పర్ వాహనానికి మంటలు వ్యాపించి, కాలి పోవడంతో నష్టం జరిగింది. వెంటనే ఫైర్‌ఇంజన్‌కు సమాచారం అందించారు. వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

## చంద్రబాబు ప్రమాణస్వీకారానికి బయలుదేరి వెళ్లిన తెదేపా నాయకులు.

**కొత్తచెరువు జూన్ 11 ప్రభాతవార్త:**



తరలి వెళ్లున్న టిడిపి నాయకులు.

నూతన ముఖ్యమంత్రిగా తెదేపా జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు కేసరపల్లి లో బుధవారం ఉదయం 11 గంటల 27 నిమిషాలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి కొత్తచెరువు మండలం నుండి తెదేపా నాయకులు కార్యకర్తలు మహిళలు ఆర్టీసి బస్సులో పెద్దఎత్తున బయలుదేరి వెళ్లారు విజయవాడ సమీపంలో కేసరపల్లి గ్రామంలో దాదాపు 11 ఎకరాల స్థలంలో ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చేశారు. 80వేల ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తుంది.

## రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు

**కొత్తచెరువు జూన్ 11 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఇన్చార్జ్ ఎంపిడివో సిద్దార్థరెడ్డి, ఎంపిపి గాయత్రి వివిధ శాఖల అధికారులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలయజేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపిడివో కార్యలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివి సిద్ధారెడ్డి, మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమితో నూతన ప్రభుత్వం ఏర్పాటు కానున్నది ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి గంగాదేవి, వైస్ ఎంపిపిలు బోయ గంగరాజు, దండగల సరళ వివిధ శాఖల అధికారులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు ప్రమాణస్వీకారోత్సవానికి తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్ళు

**పుట్టపర్తి రూరల్ జూన్ 11 ప్రభాతవార్త:**



బస్సులో బయలు దేరి వెళుతున్న టిడిపి శ్రేణులు.

రాష్ట్ర ముఖ్యమంత్రిగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నేడు చేయనున్న ప్రమాణస్వీకారోత్సవానికి తెలుగు తమ్ముళ్ళు భారీగా తరలి వెళ్లారు. మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా బస్సులలో కార్లలో, రైలులో టిడిపి నాయకులు కార్యకర్తలు తరలివుళ్లారు. నియోజకవర్గంలోని ఆరు మండలలాల నుండి సుమారు 20 బస్సులలో తరలి వెళ్లారు. కూటమి ఎన్నికలలో ఘనవిజయం సాధించిన నేపధ్యంలో తెలుగు తమ్ముళ్లలో ఆనందోత్సవం పెల్లుబికింది ఆరు మండలాల కన్వీనర్లు, ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో విజయవాడకు బయలుదేరి వెళ్లారు. నేడు గన్నవరం సమీపంలో కేసరపల్లిలో చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తున్న సంగతి విధితమే. ఈ ప్రమాణ స్వీకారానికి వారం రోజుల ముందే పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, ఆయన తనయుడు వెంకటక్రిష్ణకిషోర్‌రెడ్డి విజయవాడకు చేరుకున్నారు.

## ఉపాధి కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**పుట్టపర్తి రూరల్ జూన్ 11 ప్రభాతవార్త :**



వినతి పత్రం ఇస్తున్న కార్మిక సంఘం నాయకులు.

ఉపాధి కూలీల సమస్యలను తక్షణం పరిష్కరించి ఉపాధి పనులు కల్పించాలని శ్రీసత్యసాయి జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంచాలకులకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా రాజకీయ ఒత్తిడితో నిలిపేసిన ఉపాధి హామి పనులను వెంటనే పునరుద్ధరించాలని, 8 వారాల బిల్లులను వెంటనే చెల్లించాలని గడిచిన పది సంవత్సరాలు నుండి ఉపాధి కూలీలకు పనిముట్లు అందజేయలేదని వాటిని తక్షణమందిచాలని, కాలవుల పూడికతీత పనులలో శ్రమదోపిడి జరుగుతోందని దానిని అరికట్టాలని తెలిపారు. గత సంవత్సరం ఏప్రిల్ 2023 నుండి నేటి వరకు జిల్లాలో జరిగిన ఉపాధి పని ప్రదేశాల్లో ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారం కొరకు జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. ఇందులో ప్రధానంగా గోరంట్ల మండలం కరావులపల్లి తాండా, మందలపల్లి వారికి తక్షణం బిల్లులు చెల్లిచే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. గోరంట్ల మండలంలోని నార్సిం పల్లి, వానవోలు, పాలస ముద్రం, పుట్టగుండ్లపల్లి, సోమందేపల్లి, మండలంలో కేతగానపల్లి పుట్టపర్తి మండలంలో కప్పల బండ పెదపల్లి గ్రామాల్లో నాలుగు నుండి 8 వారాల వరకు బిల్లులు బకాయి ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వం నిబంధనలు ప్రకారం రోజుకు 300 రూపాయలు కూలీ తగ్గకుండా చాడాలని అలవన్సు బిల్లులు జమ కాలేదని, వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. ఈ సంద్బంగా మండల నాయకులు స్వర్ణలత, సిఐటియు ఆఫీస్ కార్యదర్శి సిద్దు ఉపాధి మెట్ల సంఘం మండల నాయకులు బ్యాల్ల అంజి, సిఐటియు మండల నాయకులు, ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ ఇరువురికి తీవ్రగాయాలు.

**కొత్తచెరువు జూన్ 11 ప్రభాతవార్త:**

కొత్తచెరువు మండల పరిధిలోని మైలేపల్లి విరుపాన్ చెరువు సమీపంలో మంగళవారం మధ్యహ్నాం సమయంలో ముందుగా వెళుతున్న టివిఎస్ ఎక్సెల్ ను వెనుకవైపు నుండి మరొక ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనండంతో ఇద్దరికీ తీవ్రగాయాలైన సంఘటన చోటుచేసుకుంది స్దానికలు బంధువులు తెలిపిన వివారల మేరకు బుక్కపట్నం మండలం జానకంపల్లి గ్రామానికి చెందిన ఓంశేఖర్ కొత్తచెరువు మండలం వేములేటిపల్లి గ్రామానికి చెందిన అంజి అతని కుమారుడు టీవిఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంలో వస్తుండగా ఓంశేఖర్ వెనుక వైపు నుండి బలంగా ఢీకొనడంతో అతనికి తలకు చేతులకు మొహనికి తీవ్ర గాయలయ్యాయి. ఎక్సెల్‌లో వస్తున్న అంజి అతని కుమారులకు స్వల్ప గాయాలయ్యాయి. తీర్వంగా గాయపడిన ఓంశేఖర్‌ను హుటాహుటిన అంబులెన్స్‌లో కొత్తచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ప్రథమ చికిత్స చేయించుకుని మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.



తలకు,ముఖానికి తీవ్ర గాయాలైన ఓంశేఖర్.

## శ్రీపాలపాటిదిన్నెలో మొక్కుబడి తీర్చుకున్న టిడిపి నాయకులు

**నల్లచెరువు, జూన్ 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ప్రసిద్దిగాంచిన శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు మంగళవారం నల్లచెరువు మండల టిడిపి యువ నాయకులు తలారి చలపతి దంపతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు 101 టెంకాయలు కొట్టి స్వామివారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరుపున అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంభికా లక్ష్మీనారాయణ, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌లు గెలిస్తే 101 టెంకాయలు కొడతానని మొక్కుకోవడం జరిగింది. ఇటీవల ఎన్నికల ఫలితాలలో అంభికా లక్ష్మీనారాయణ, కందికుంట వెంకటప్రసాద్‌లు ఎమ్మెల్యేగా గెలవడంతో శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామికి 101 టెంకాయలు కొట్టి మొక్కుబడి తీర్చుకున్నట్లు చలపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తలమర్లవాండ్లపల్లి సర్పంచ్ హర్షవర్ధన్‌నాయుడు, రాష్ట్ర వాల్మీకి సేవాదళ్ యువ అధ్యక్షులుమంజునాథ్, మాజీ ఎంపిటిసి సభ్యులు శీనప్ప, కుటాగుల నాగరాజు, నాసు నరసింహులు, గంగులప్ప, నల్లచెరువు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఫోటో రైటప్: ప్రత్యేక వడమాల హారం అలంకరణతో శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి



మొక్కుబడులు తీర్చుకున్న తీర్చేందుకు వచ్చిన టిడిపి నాయకులు



101 టెంకాయలు కొట్టి మొక్కుబడులు తీర్చుకుంటున్న తలారి చలపతి, టిడిపి నాయకులు

## శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయ ఈఓగా సి.రవీంద్రరాజు

**నల్లచెరువు, జూన్ 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆలయ ఈఓగా సి.రవీంద్ర రాజు మంగళవారం బాధ్యతలు చేపట్టడం జరిగింది. మొదటగా నూతన ఈఓ రవీంద్రరాజు స్వామివారి దర్శనం అనంతరం అధికారికంగా విధులకు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి రోజు స్వామివారికి ధూప, దీప, నైవేద్యాలతో అర్చకులు క్రమం తప్పకుండా పూజలు నిర్వహించాలనీ, ఆలయ ప్రాంగణంలో జరుగు పనులను పరిశీలించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వ దృష్టి తీసుకెళ్తానని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.



శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయ ఈఓ సి.రవీంద్రరాజు ఫైల్‌ఫోటో

## చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారానికి బయల్దేరిన మండల టిడిపి నాయకులు

**నంబులపూలకుంట, జూన్ 11, ప్రభాతవార్త:**



విజయవాడకు బయల్దేరిన టిడిపి నాయకులు, కార్యకర్తలు

నేడు విజయవాడలో జరగబోవు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారా నికి నంబులపూలకుంట మండల నుండి పలువురు టిడిపినాయకులు, కార్య కర్తలు, టిడిపి అభిమానులు మంగళవారం విజయవాడకు బయల్దేరడం జరిగింది. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం సందర్భంగా మండల టిడిపి నాయకులు ఆనందోత్సాహంగా జరుపుకుంటున్నారు.

## చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారానికి వెళ్ళిన టిడిపి మండల నాయకులు

**తనకల్లు, జూన్ 11, ప్రభాతవార్త:**



విజయవాడలో జరుగు ప్రమాణస్వీకారానికి తరలివెళ్ళిన మండల నాయకులు

మండలం నుండి టిడిపినాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, బిజేపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్ళారు. ఈ సందర్భంగా 12వ తేదిన విజయవాడ కేసరపల్లిలో జరిగే ప్రమాణ స్వీకారానికి అందరూ ఆహ్వానితులే. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని చంద్రబాబునాయుడు పిలుపుమేరకు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్‌రెడ్డి, శేశకర్‌రెడ్డి, మండల ప్రదాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, మండల తెలుగుయువత అధ్యక్షులు కావాడి ప్రవీణ్‌కుమార్, పిజి మల్లికార్జున, మాజీ మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ ఈశ్వర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ శంకర్‌నాయుడు, కోటపల్లి సింగిల్ విండో మాజీ సర్పంచ్ బాగేపల్లి చలపతి, వినోద్‌కుమార్, అశోక్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారిని బయల్దేరి వెళ్ళారు.

CHANGE OF NAME

I, NIMKAMPALLI SUMAYYABANU (OLD NAME) W/O KOLIME BABAFAKRUDDIN, H.NO-5-8-33/9, CPI COLONY, HINDUPUR, S.S-DT,A.P CHANGING MY NAME FROM NIMKAMPALLI SUMAYYA BANU (OLD NAME) TO KOLIME SUMIYA BANU (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS KOLIME SUMIYA BANU (NEW NAME) FOR ALL PURPOSES

CHANGE OF NAME

I, ILYAS AHMAD (OLD NAME) S/O MOHAMMED IQBAL, H.NO-26-4-1739, RPGT COLONY, HINDUPUR, S.S-DT, A.P CHANGING MY NAME FROM ILYAS AHMAD (OLD NAME) TO ILYAS AHMED (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS ILYAS AHMED (NEW NAME) FOR ALL PURPOSES

CHANGE OF NAME

I, CUDDAPAH NAHNE JAAN (OLD NAME) S/O AHMED SAAB, H.NO-18-6-94, AZAD NAGAR, HINDUPUR, S.S-DT, A.P CHANGING MY NAME FROM CUDDAPAH NAHNE JAAN (OLD NAME) TO CUDDAPAH NANNEJAN (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS CUDDAPAH NANNEJAN (NEW NAME) FOR ALL PURPOSES

CHANGE OF NAME

I,SHAIK MUMTAZ (OLD NAME) W/O SHAIK SAMIULLA, H.NO-5-6-99, MODEL COLONY, HINDUPUR, S.S-DT, A.P CHANGING MY NAME FROM SHAIK MUMTAZ (OLD NAME) TO SHAIK MUMTAJ (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS SHAIK MUMTAJ (NEW NAME) FOR ALL PURPOSES

## మండల రైతులకు 4,617 క్వింటాల వేరుశనగ

**- ఏఓ శ్రీహరినాయక్**



**తనకల్లు, జూన్ 11, ప్రభాతవార్త:**

మండలంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలకు 4617 క్వింటాల వేరుశనగ మంజూరు చేయడం జరిగిందని ఏఓ శ్రీహరినాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4312 మంది రైతులకు 3849 క్వింటాలు రైతులకు అందజేశామన్నారు. ఇంకను 400 క్వింటాలు మండలానికి రావల్సిన వేరుశనగ విత్తనకాయలు రైతులు ప్రతి ఒక్కరూ పంటలు పెట్టుకోవాలని, ఈ సంవత్సరం వర్షాలు బాగా కురుస్తున్నాయన్నారు. ప్రతి ఒక్క రైతు తీరుసుకున్న వేరుశనగ కాయలు తప్పనిసరిగా పంటలు పెట్టాలనీ, ప్రభుత్వం నుండి వచ్చే ఇన్పుట్‌సబ్సీడి పంటలు పెట్టకపోతే రాదని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎక్కువ మొత్తానికి కొన్ని రైతులకు సబ్సీడి ధరతో అందించడం ఒక వరం అన్నారు. ప్రతి ఒక్కరూ పంటలు పెట్టుకోవాలని ఆయన తెలిపారు.

04ATP11(1)_04ATP11(1).qxd 11-06-2024 PM 10:59 Page 1









# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన న్యాక్ ప్రివ్యూ కమిటీ



ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పరిశీలిస్తున్న న్యాక్ ప్రివ్యూ కమిటీ



అధ్యాపకులతో సమావేశమైన దృశ్యం

తాడిపత్రిరూరల్, జూన్ 11 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ శివారులోని ఆటోనగర్ వద్ద వున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను విద్యాశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు న్యాక్ ప్రివ్యూ కమిటీ మంగళవారం సందర్శించడం జరిగింది. దీనికి కమిటీ మెంబర్లు కళాశాల విద్యాశాఖ నుండి డాక్టర్ కె.విజయబాబు, డాక్టర్ జాన్ కిరణ్, ఇ.వరప్రసాద్ త్రిసభ్య కమిటీగా వ్యవహరించారు. ఈ కమిటీ కళాశాలలోని అన్ని విభాగాలను సందర్శించి న్యాక్ రికార్డులను పరిశీలించారు. కళాశాల పరిసరాల్లో ల్యాబ్‌లను సందర్శించారు. అనంతరం ప్రిన్సిపాల్ చాంబర్‌లో అధ్యాపకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి న్యాక్‌లో భాగంగా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. న్యాక్ రికార్డులు తయారు చేయడంలో తగిన సూచనలను అధ్యాపకులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, న్యాక్ కో-ఆర్డినేటర్ సి.అన్నపూర్ణ, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.విశ్వాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.
























01ATP11(2)_01ATP11(2).qxd 12-06-2024 AM 12:23 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 12 జూన్ 2024 పేజీలు : 04













# మంత్రి వర్గంలో పయ్యావుల, సత్యకుమార్‌కు ఛాన్స్ ?

## ఆశల పల్లకిలో పలువురు ఎంఎల్‌ఏలు
## - నేడే సిఎం, మంత్రుల ప్రమాణ స్వీకారం
## - గుట్టుగా ఉన్న మంత్రుల పేర్లు


పయ్యావులకేశవ్


సత్యకుమార్

**అనంతపురం, జూన్ 11 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో బాబు కేబినెట్‌లో ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఎవరు ఉంటారన్నది అంతు బట్టడం లేదు. మంత్రుల పేర్లు బయటకు రాకుండా పార్టీ ముఖ్యులు గుట్టు గా ఉంచారు. ఉమ్మడి అనంత పురం జిల్లా నుంచి ఆరేడు మంది పేర్లు బలంగా వినిపిస్తున్నప్పటికీ విశ్వసనీయంగా అందిన సమా చారం మేరకు టిడిపి సీనియర్ నేత ఎంఎల్ఏ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ) బిజెపి జాతీయ కార్యదర్శి, ఎంఎల్ఏ సత్యకుమార్ (ధర్మవరం)లను మంత్రి వర్గంలోకి తీసుకునే అవకాశాలు మెండుగా ఉన్నట్లు సమాచారం. ఎంఎల్ఏ పయ్యావుల కేశవ్, ఎంఎల్ఏ సత్యకుమార్ కుటుంబ సభ్యులు కూడా విజయవాడకు చేరుకున్నట్లు తెలుస్తోంది. ఆ ఇద్దరి ఎంఎల్ఏలకు పార్టీ ముఖ్యుడు సమాచారం ఇచ్చి వుంటారని టిడిపి వర్గాల భోగట్టా. దాదాపు వీరిద్దరే మంత్రివర్గంలోకి తీసుకునేందుకు అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పార్టీ వర్గాల భోగట్టు. ఉరవకొండ ఎంఎల్ఏ పయ్యావుల కేశవ్ ఎంబిఏ చదివారు. దివంగత నేత నందమూరి తారక రామారావు పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చారు. 1994 నుంచి 2024 వరకు ఉరవకొండ నుంచి టిడిపి తరపున ఎ ంఎల్ఏ అభ్యర్థిగా పోటీ చేశారు. 1994, 2004, 2009, 2019, 2024లో టిడిపి తరపున ఎంఎల్ఏగా గెలుపొందారు. 1999లో కాంగ్రెస్ అభ్యర్థి వై.శివరామిరెడ్డి చేతిలో, 2014లో వైసీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డి చేతిలో పయ్యావుల కేశవ్ ఓడిపోయారు. 2015లో స్థానిక సంస్థల కోటాలో పయ్యావుల కేశవ్ ఎంఎల్‌సిగా ఎన్నికై శాసన మండలిలో చీఫ్ విప్‌గా పని చేశారు. వైసీపీ హయాంలో పిఏసి చైర్మన్‌గా కేశవ్ పనిచేశారు. ఉరవకొండ చరిత్రలో అత్యధిక సార్లు ఎంఎల్‌ఏగా గెలుపొందిన వ్యక్తిగా కేశవ్‌కు రికార్డు ఉంది. పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉంటూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను మొన్నటి వరకూ ఉన్న వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో కీలకంగా పనిచేసిన పయ్యావుల కేశవ్‌ను తాజా తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రివర్గంలో పయ్యావుల కేశవ్‌కు చోటు కల్పించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే అధికారికంగా కేశవ్ పేరును ప్రకటించాల్సి వుంది. ఇదే విధంగా ధర్మవరం నియోజకవర్గం నుంచి బిజెపి ఎంఎల్‌ఏగా ఎన్నికైన సత్యకుమార్‌ను కూడాచంద్రబాబు కేబినెట్‌లోకి తీసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బిజెపి జాతీయ కార్యదర్శిగా ఉంటూ పలు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా ఉంటూ బిజెపి బలోపేతానికి ఎంతో కృషి చేశారని పార్టీకి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా మంత్రివర్గంలోకి సత్యకుమార్‌ను తీసుకునే ఛాన్స్ మెండుగా ఉన్నాయి. బిజెపి సీనియర్ నేత దేశ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు బిజెపి రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేసిన రోజుల్లో వెంకయ్య నాయు డుకు వ్యక్తి గత సహాయకుడిగా సత్యకుమార్ పనిచేశారు. వెంకయ్యనాయుడు బిజెపి ప్రభుత్వంలో మిగతా 4 లో.




# నేడు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం

## - ప్రత్యక్ష ప్రసారం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి - ముఖ్యమైన కట్టడాలకు విద్యుత్ దీపాలతో అలంకరణ చేయాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 11 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికల అనంతరం బుధవారం ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకార కార్యక్ర మం గన్నవరం వద్ద కేసరిపల్లిలోని ఐటి టవర్‌నవద్ద నిర్వహించనున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడం కోసం జిల్లాలోని అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడిఒలు, డిఆర్‌డిఎ, మెప్మా, ఏపిఎస్ఆర్టీసి అధికారులు, సిబ్బందితో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారోత్స వ కార్యక్రమానికి సంబంధించి ప్రత్యక్ష ప్రసారంపై జిల్లా కలెక్టర్ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 45 ప్రాంతాల్లో ప్రమాణస్వీకారం కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కోసం అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని కలెక్టరేట్, టవర్‌క్లాక్, ఫై ఓవర్ బ్రిడ్జి, కార్పోరేషన్, మున్సిపల్ కార్యాలయాలు, ఇతర ముఖ్యమైన కట్టడాలకు విద్యుత్ దీపాలతో అలంకరణ చేయాలన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనం నుండి బుధవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొనడం జరుగుతుందని ఇందుకోసం అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్స వ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుండి నియోజకవర్గానికి నాలుగు చొప్పున 32 బస్సులను ఏర్పాటు చేయగా బస్సులో వెళుతున్న వారిని క్షేమంగా తీసుకెళ్లి పార్కింగ్ స్థలం చేరుకుని మళ్లీ తీసుకరావాలని ఇందుకోసం నియమించిన ఇన్‌చార్జ్‌లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బస్సులో పాసులు వున్న వారిని అనుమతించాలని వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో నగరపాలకసంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఏపిఎస్ఆర్టీసి ఆర్ఎం సుమంత్, తదితరులు పాల్గొన్నారు.










# చంద్రబాబు, లోకేష్‌లను కలిసిన టిడిపి జిల్లా మహిళా ఎమ్మెల్యేలు

## - ప్రత్యేక ఆకర్షణగా పరిటాల సునీత


నారా లోకేష్‌ను కలిసిన పరిటాల సునీత


మాట్లాడుతున్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు

అనంతపురం, జూన్ 11 ప్రభాతవార్త బ్యూరో

విజయవాడలోని ఏ కన్వెన్షన్ హాల్‌లో మంగళ వారం ఉద యం జరిగిన కూటమి ఎమ్మె ల్యేల సమావేశంలో టిడిపి అధినేత చంద్రబా బునా యుడు, జనసేన అధినే త పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు పురంద ేశ్వరి తదిత రులు పాల్గొ న్నారు. ఈ సమావేశంలో సహచర శాసన సభ్యులు, తదితరులతో కలిసి మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. పరిటాల సునీతతో పాటు జిల్లా ఎమ్మెల్యేలు పల్లె సింధూరరెడ్డి (పుట్టపర్తి), సవిత (పెనుకొండ), బండారు శ్రావణిశ్రీ (శింగనమల), తదితరులు వున్నారు. సమావేశంలో రాష్ట్ర ( మిగతా 4 లో.....)






# సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ విజయం చారిత్రాత్మకం

## - చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవానికి తరలిన టిడిపి శ్రేణులు

పామిడి, జూన్ 11 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం చారిత్రాత్మకం అని టిడిపి నాయకులు బొమ్మా మోహన్ పేర్కొన్నారు. గన్నవరం ఐటి పార్కు ప్రాంతంలో బుధవారం జరుగునున్న చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవానికి మంగళవారం పట్టణానికి చెందిన టిడిపి శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్ళారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం విప్లవాత్మక మార్పుకు చిహ్నంగా నిలిచిందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్‌లో చంద్రన్న రాజ్యం ఆవిర్భవిస్తుండటం ద్వార ఇకపై ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని తెలిపారు. ఒకవైపు అభివృద్ధి పనులు మరోవైపు సంక్షేమ పథకాలు అమలు అవుతాయని, పరిశ్రమలు వచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. టిడిపిలో చేరిన వెంటనే గుంతకల్లు టికెట్‌ను సాధించిన గుమ్మనూరు జయరాం అటు వైసీపీ విమర్శలు ఇటు సొంత పార్టీ వారి సహాయ నిరాకరణ ఇలా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూనే నియోజకవర్గంలో ప్రజల అభిమానాన్ని చురగొని ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణుల కృషితో ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన ఆపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వద్ద తన నమ్మకాన్ని నిలుపుకోవటం గర్వించదగ్గ విషయమన్నారు. నూతనంగా ఏర్పడబోయే చంద్ర బాబు నాయుడు ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాలను అనుసరిస్తూ ప్రజా భ్యున్నతికి పాటుపడు తామని బొమ్మా మోహన్ వెల్లడించారు. టిడిపి నాయకులు నల్లబోతుల శ్రీనివాసులు, కుమార్, కరూరు శివశంకర్, సుంకప్ప, పత్రా శ్రీనివాసులు, వెంకట రాముడు చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవానికి తరలివెళ్ళారు.



చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారానికి తరలివెళ్తున్న టిడిపి నాయకులు

# విస్తృతంగా చెట్లు, మొక్కల పెంపకం చేపట్టాలి

## - ప్రజలు పెద్దఎత్తున భాగస్వామ్యం కావాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 11 ప్రభాతవార్త

వర్షాకాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చెట్లు, మొక్కల పెంపకం చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మొక్కల పెంపకంపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెట్లు, మొక్కల పెంపకం కోసం డిఎఫ్ఒ, సోషల్ ఫారెస్ట్రీ, బిసి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఐసిడిఎస్, డిఇఒ, ఉపాధి హామీ, తదితర శాఖల పరిధిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో పచ్చదనం సంతరించుకునేలా మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. 30 రకాల చెట్లను నాటేలా దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో వ్యక్తిగతమైన శ్రద్ధ పెట్టి పార్కుల్లో, ఇతర చోట్ల మొక్కల పెంపకం చేపట్టేలా చూడాలన్నారు. ఏ వీధిలో ఏ రకమైన చెట్లు నాటాలి అనేది గుర్తించాలన్నారు. ప్రతి మూడు మీటర్లకు ఒక చెట్టు వుండేలా చూడాలన్నారు. నగరంలోని అశోక్‌నగర్, రాంనగర్ 80 ఫీట్ రోడ్డు, జెఎన్‌టియు రోడ్డు, ఆర్డీఒ ఆఫీస్ రోడ్డు, గౌరవ గార్డెన్, తదితర ప్రాంతాల్లో గుర్తించి మొక్కలు నాటాలన్నారు. మొక్కలకు ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలన్నారు. మొక్కల సంరక్షణ కోసం వార్డు స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఒక్కొక్క మొక్క నాటి ఒక్కొక్కరికి దత్తత ఇవ్వాలన్నారు. ప్రజలు కూడా మొక్కల పెంపకంలో భాగస్వామ్యం కావాలని, ఈ విషయమై జిల్లా స్థాయిలో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బిసి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, విద్యాశాఖల పరిధిలో విద్యా సంస్థల ఆవరణలో విరివిగా మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. ప్లాంటేషన్‌కు జియో ట్యాగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఎవరైతే మొక్కలు బాగా నాటుతారో వారికి అవార్డు అందిస్తామన్నారు. మొక్కలు నాటి వాటికి నీరు పోయాలన్నారు. కలెక్టరేట్‌లో కూడా మొక్కలను పెంచాలని ఒక్కో మొక్కకు ఒక కలెక్టరేట్ సిబ్బందికి అడాప్ట్ ఇవ్వాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ చేశాక పక్కనున్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. చరిత్ర సృష్టించేలా మొక్కల పెంపకం చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో నగరపాలకసంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఎఫ్ఒ వినీత్‌కుమార్, మున్సిపల్ ఆర్డీ పివివిఎస్ మూర్తి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, డిఇఒ వరలక్ష్మి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ డాక్టర్ రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, కలెక్టరేట్ ఏఒ అంజన్‌బాబు, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డ్వామా పీడి వేణుగోపాల్‌రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, ఏపిఎస్ఆర్టీసి ఆర్ఎం సుమంత్, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, వివిధశాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిది

## - భక్తులకు అన్నివిధాల సౌకర్యాలను నెలకొల్పుతాం
## - ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు బొల్లు శ్రీనివాసరెడ్డి

పామిడి, జూన్ 11 ప్రభాతవార్త

శ్రీ కోట వరాంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకాం మరువలేనిదని మాజీ ఎంపీటీసీ సభ్యులు, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు బొల్లు శ్రీనివాసరెడ్డి కొనియాడారు. స్థానిక తలవాలకట్టవీది నందు వెలసిన శ్రీ కోట వరాంజనేయస్వామి దేవాలయ అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో పట్టణానికి చెందిన బొల్లు పాపిరెడ్డి లక్ష్మీదేవమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు బొల్లు వెంకటశివారెడ్డి, బొల్లు నారాయణరెడ్డిలు రూ.40 వేల విరాళాన్ని మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా బొల్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో దేవాలయం నందు కాంప్లెక్స్, పురోహితుడి గది, మినీ కళ్యాణమండపం నిర్మాణాలను చేపట్టామని తెలిపారు.

ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుని దేవాలయ అభివృద్ధిలో బాగస్వాములు కావాలని కోరారు. కోరిన కోరికలను తీర్చే కొంగు బంగారంగా పిలువబడుతున్న శ్రీ కోట వరాంజనే యస్వామిని దర్శించుకునేందుకు అనేక మంది భక్తులు దేవాలయానికి తరలి వస్తుంటారని ఈక్రమంలో వారికి అన్నివిధాల సౌకర్యాలను నెల కొల్పేందుకు తగిన చర్యలు చేపట్టామని తెలియజేశారు. మానవునిగా జన్మించిన ప్రతి ఒక్కరూ సమాజంలో విలువలతో జీవించటం చాలా అవసరం అన్నారు. దేవాలయ అభివృద్ధికి విరాళాలను అందించిన అందిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొల్లు వెంకట్రామిరెడ్డి, గాధిలింగగౌడ్, అడ్వకేట్ శ్రీనివాసులు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న బొల్లు పాపిరెడ్డి లక్ష్మీదేవమ్మ దంపతుల కుమారులు.

# కనకదుర్గమ్మను దర్శనం చేసుకున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



కనకదుర్గమ్మ ఆలయంలో పూజల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత



టిడిపి నాయకులతో పరిటాల సునీత



ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

అనంతపురం, జూన్ 11 ప్రభాతవార్త బ్యూరో

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై వున్న శ్రీకనకదుర్గమ్మ అమ్మవారిని మంగళవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా పరిషత్ మాజీచైర్మన్ పూల నాగరాజు, టిడిపి నేతలు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, శ్రీధర్‌చౌదరి, రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి రామారావు, ఆజాద్‌లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేదపండితుల ఆశీర్వాదం అందించారు.

# ఓటమిపై అధైర్యపడకుండా భవిష్యత్తుపై దృష్టిని కేంద్రీకరించండి

## - కార్యకర్తలకు అండగా ఉంటూ వారిలో మనోస్థైర్యాన్ని నింపండి
## - వైసీపీ నాయకులకు జగన్మోహన్‌రెడ్డి దిశానిర్దేశం

పామిడి, జూన్ 11 ప్రభాతవార్త

రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమే అని మీరంతా పార్టీ ఓటమిపై అధైర్యపడకుండా భవిష్యత్తుపై దృష్టిని కేంద్రీకరించాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆపార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు, మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, మాలగుండ్ల మల్లిఖార్జున, మహేంద్రలు మంగళవారం తాడేపల్లిలో జగన్మోహన్‌రెడ్డిని కలిసి సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఓటమికి గల కారణాలు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై వివరించారు. ఈసందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటమి గెలుపుకు నాంది అని అన్నారు. మీరంతా కార్యకర్తలకు అండగా ఉంటూనే వారిలో మనో స్థైర్యాన్ని నింపాలని సూచించారు. మన ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు సాధించిన ప్రగతిని క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



తాడేపల్లిలో జగన్మోహన్‌రెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు

# ప్లాస్టిక్ నిషేధములో భాగంగా పలు షాపులపై ఆకస్మిక దాడులు

## - నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్



దుకాణంలో దాడులు నిర్వహిస్తున్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 11 ప్రభాతవార్త

నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్ ఆదేశాల మేరకు మంగళవారం నగరంలోని పలు షాపులపై ప్లాస్టిక్ రైడ్లు నిర్వహించారు. ఇందులో భాగంగా నగరంలోని రాజురోడ్డులోని స్వగృహ ఫుడ్స్‌లో నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తున్నందున 5 వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది. అలాగే మహావీర్ ప్లాస్టిక్స్, మహాలక్ష్మి ప్లాస్టిక్ షాపుల్లో ప్లాస్టిక్స్ సీజ్ చేయడం జరిగింది.

మహాలక్ష్మి ప్లాస్టిక్‌కు 3 వేలు, మహావీర్ ప్లాస్టిక్‌కు 2 వేల చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమీషనర్ మేఘస్వరూప్ మాట్లాడుతూ మొదటి సారిగా నిషేధిత ప్లాస్టిక్ కలిగి వున్న, వాడుతున్న, అమ్ముతున్న షాపులకు జరిమానా విధిస్తామని రెండవసారి ఎవరైనా ప్లాస్టిక్ అమ్మితే వాళ్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తూ వాళ్లు ఎక్కడా కూడా ఏ వ్యాపారం చేసు కునేందుకు వీలుకాకుండా ట్రేడ్ లైసెన్స్ ఇక ఇవ్వబోమని కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంహెచ్ఒ విష్ణుమూర్తి, సెక్రటరీ ఎన్.తిప్పేస్వామి, మేస్త్రి హెచ్.వర్ధన్ పాల్గొన్నారు.

# డెంగ్యూతో ఒక్క చిన్నారి మరణం సంభవించరాదు

## - పక్కాగా ఫ్రైడే డ్రైడే నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 11 ప్రభాతవార్త

జిల్లాలో డెంగ్యూ వ్యాధితో ఒక్క చిన్నారి మరణం సంభవించరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టర్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మలేరియా కార్యాచరణ ప్రణాళిక, డెంగ్యూ జ్వరంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ నెల ప్రపంచ మలేరియా నెల అని, రోజు వారిగా క్యాలెండర్ సిద్ధం చేసి వివరాలు అందించాలని క్యాలెండర్ ప్రకారం అన్ని పనులు చేపట్టాలన్నారు.

డిఎంహెచ్ఒ, డిసిహెచ్ఎస్, జిల్లా మలేరియా అధికారి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ అందరూ కలిసికట్టుగా పనిచేసి మలేరియా, డెంగ్యూ వ్యాధులను అరికట్టాలన్నారు. ఎవరికైనా డెంగ్యూ వ్యాధి సోకినా తక్షణమే చికిత్స అందించాలని, మానవతాదృక్పథంతో ఆలోచించి వంద శాతం చికిత్సను పక్కాగా అందించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులతో కూడా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకుని ఎక్కడైనా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స అందించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని డిఎంహెచ్ఒ, డిసిహెచ్ఒలకు సూచించారు. విస్తృతస్థాయిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని ఈ కార్యక్రమాలను తాను కూడా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. కేసులు నమోదైన ప్రాంతాల్లో అధికారులు పర్యటించాలని అక్కడ మలేరియా, డెంగ్యూ వ్యాధులపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. దోమలను అరికట్టాలన్నారు. ఫాగింగ్, ఫ్రైడే డ్రైడే యాక్టివిటీలు, ఆయల్‌బాల్స్ వేయడంపై అవగాహన కల్పించాలన్నారు. వచ్చే శనివారం ఆల్ ఇండియా రేడియో కార్యక్రమంలో ఫోన్ ఇన్‌లైవ్ కార్యక్రమం నిర్వహించి వ్యాధులపై ప్రజలతో మాట్లాడాలని జిల్లా మలేరియా అధికారికి కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో నగరపాలకసంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఎఫ్ఒ వినీత్‌కుమార్, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ డాక్టర్ రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టక్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఆర్డీ పివివిఎస్ మూర్తి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, డిఇఒ వరలక్ష్మి, కలెక్టరేట్ ఏఒ అంజన్‌బాబు, డ్వామా పీడి వేణుగోపాల్‌రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, వివిధశాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.




# చంద్రబాబు, లోకేష్‌లను కలిసిన టిడిపి జిల్లా మహిళా ఎమ్మెల్యేలు

( మొదటి పేజీ తరువాయి ) ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును కూటమి ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. నారా చంద్రబాబునాయుడు పేరును పవన్‌కళ్యాణ్ ప్రతిపాదించగా పురందేశ్వరి, అచ్చెన్నాయుడు బలపరిచారు. ఈ మేరకు ఆమోదం తెలిపిన కూటమి ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా టిడిపి యువనేత నారా లోకేష్‌ను కూడా జిల్లా మహిళా ఎమ్మెల్యేలు కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

# మంత్రి వర్గంలో పయ్యావుల, సత్యకుమార్‌కు ఛాన్స్ ?

( మొదటి పేజీ తరువాయి ) కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఓఎస్‌డి స్పెషలాఫీసర్‌గా పనిచేశారు. ఒక ప్రైవేటు వ్యక్తిని కేంద్ర మంత్రికి ఓఎస్‌డిగా నియమి ంచడం అప్పట్లో విశేషంగా చెప్పుకున్నారు. వెంకయ్య నాయుడు ఉప రాష్ట్రపతి అయ్యేవరకూ ఆయన వద్ద కీలకంగా సత్యకుమార్ విధులు నిరర్వహించి ఆ తరువాత బిజెపి ముఖ్యనేత అమిత్‌షా ఆశీస్సులతో బిజెపి జాతీయ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ వచ్చారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మరదలు కుమార్తెనే సత్యకుమార్ వివాహం చేసుకు న్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎవరూ ఊహించని విధంగా ధర్మవ రం టికెట్ చేజిక్కించుకోవడం, ఎంఎల్ఏ గా గెలవడం సంచలనంగా చెప్పవచ్చు.




